ప్రజల మాట ప్రగతి బాట

# మల్కాజిగిరి నియోజకవర్గం



శ్రీకాలనీలో బీఆర్ఎస్ ప్రచారంలో పాల్గొన్న మర్రి మమతా రెడ్డి, మీనా



ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న మాజీ కార్పొరేటర్ నర్సింగరావు




వినాయక్‌నగర్ డివిజన్‌లో ఇంటింటికీ ప్రచారం చేస్తున్న మర్రి మమతారెడ్డి

# ఆదరించండి.. అభివృద్ధి చేస్తా

- హామీలన్నింటిని నెరవేరుస్తా
- ఇంటింటికీ ప్రచారంలో

**బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి**

మల్కాజిగిరి, నవంబర్ 3: పేదలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి కృషి చేస్తామని మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఈస్ట్ ఆనంద్‌బాగ్, మల్కాజిగిరి, అల్వాల్, వెంకటాపురం, మౌలాలి డివిజన్‌లలోని బస్తీలు, కాలనీలలో పాదయాత్ర చేసి అనంతరం పలు సమావేశాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రెండు సార్లు ప్రజలు సీఎం కేసీఆర్‌కు ఓటు వేసి గెలిపించారని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలైన ఇంటింటికీ నల్లా కనెక్షన్‌లు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులకు పెన్షన్‌లు అందజేస్తున్నామని అన్నారు. ఇప్పుడున్న ఎమ్మెల్యే ప్రజల సమస్యలు పట్టించుకోకుండా తన కుమారుడికి కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం ఢిల్లీ చుట్టూ చక్కర్లు కొట్టారని అన్నారు. ప్రజలకు సేవచేయకుండా స్వార్థంతో కాలయాపన చేసిన ఎమ్మెల్యేను ఇంటికి పంపాలని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధిపనులతోపాటు ప్రజలకు సంక్షేమ పథకాలు అమలుపరుస్తుండడంతో వివిధ పార్టీల నుంచి నాయకులు బీఆర్ఎస్‌లో చేరడం హర్షణీయమని, వారిని పార్టీలోకి ఆహ్వానిస్తామని అన్నారు మర్రి మమతారెడ్డి, మాజీ కార్పొరేటర్ ఆకుల నర్సింగరావు, బద్దం పరశురాం రెడ్డి, నాగకుమారి, విజయకుమారి, వైశాలి, ప్రకాశ్, జీవన్, వేణు, వెంకటేశ్, రఫిక్, మోయిన్ పాల్గొన్నారు.

**పేదల సంక్షేమానికి కృషి..**

మల్కాజిగిరి/ అల్వాల్, నవంబర్ 3: ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్నామని అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం అల్వాల్ డివిజన్‌లో కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి, వెంటాపురం డివిజన్‌లో సబితాకిశోర్‌లు అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డికి కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. నాయకులు అనిల్‌కిశోర్, మోసిన్, శేఖర్ గౌడ్, ప్రభాకర్, నవీణ్, బాబుగౌడ్ మాధవి, సరిత తదితరులు పాల్గొన్నారు.

**ప్రతిపక్షాలకు వణుకు పుట్టించాలి..**

నేరేడ్‌మెట్, నవంబర్ 3 : ప్రతి బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త సైనికుడిలా పని చేసి ప్రతిపక్షపార్టీలకు వణుకు పుట్టించాలని మల్కాజిగిరి అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి సతీమణి మర్రి మమతా రెడ్డి అన్నారు. శుక్రవారం వినాయకనగర్‌లో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం బీఆర్ఎస్‌కు చెందిన ప్రజాప్రతినిధులు, నేతలు విస్కృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మర్రి రాజశేఖర్‌రెడ్డిని గెలిపిస్తే నియోజకవర్గం అభివృద్ధి సాధ్యపడుతుందని అన్నారు. బద్దం పరుశురాంరెడ్డి, సురేశ్, బాలకృష్ణ, ఫరీద్, అంజన్న, అబ్బన్న, నరసింహ, కీరం, ప్రభాకర్‌రెడ్డి, ఉమేశ్ కుమార్, పేపర్ శ్రీను, అరుంధతి, అరుణ, పాషాబాయ్, రాంచందర్, ఎమ్ఆర్ శ్రీనివాస్ యాదవ్, సుధాకర్ చారి, మల్లేశ్ చారి తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాసేవలోనే మర్రి రాజశేఖర్‌రెడ్డి**

నేరేడ్‌మెట్, నవంబర్ 3 : మల్కాజిగిరి నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి గత ఎంపీ ఎలెక్షన్‌లలో ఓడినా ప్రజాసేవలోనే ఉన్నారని మర్రి రాజశేఖర్‌రెడ్డి సతీమణి మర్రి మమతారెడ్డి అన్నారు. శుక్రవారం శ్రీకాలనీలోని పార్టీ కార్యాలయంలో మహిళల సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. మాజీ కార్పొరేటర్ బద్దం పుష్పలతా రెడ్డి, బద్దం పరశురాంరెడ్డి పాల్గొన్నారు.



ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీలో చేరిన నాయకులతో మర్రి రాజశేఖర్ రెడ్డి



అల్వాల్ డివిజన్‌లో కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి



మర్రి రాజశేఖర్‌రెడ్డినే గెలిపించాలని వెంకటాపురం డివిజన్‌లో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ సబితాకిశోర్



ప్రచారంలో భాగంగా శ్రీకాలనీలో సమావేశంలో పాల్గొన్న మర్రి రాజశేఖర్ రెడ్డి సతీమణి మమతా రెడ్డి



సైనిక్‌విహార్‌లో ఇంటింటికీ ప్రచారం చేస్తున్న మర్రి మమతా రెడ్డి, మీనా,తదితరులు

## కాప్రాలో ముమ్మరంగా ప్రచారం



కాప్రా డివిజన్‌లో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కాప్రా, నవంబర్ 3– కాప్రాడివిజన్‌లో బీఆర్ఎస్ ప్రచారం జోరుగా సాగుతోంది. డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ శ్రేణులు ఐదు బృందాలుగా విడిపోయి ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. డివిజన్ పరిధిలోని సాయిబాబానగర్, హనుమాన్‌నగర్, వినాయక్‌నగర్ ఫేజ్–1, ఫేజ్–2, తదితర కాలనీల్లో ప్రచారం నిర్వహించారు.

## హబ్సిగూడలో విస్తృతంగా ప్రచారం



హబ్సిగూడ శ్రీనివాసపురంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రామంతాపూర్, నవంబర్ 3 : బండారి లక్ష్మారెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ హబ్సిగూడ డివిజన్ పరిధిలోని శ్రీనివాస్‌పురం తదితర ప్రాంతాల్లో డివిజన్ అధ్యక్షులు డాక్టర్ బీవీ చారి ఆధ్వర్యంలో ఇంటింటా విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో యాదమ్మ, భాగ్యలక్ష్మి,

## నామినేషన్ల ప్రక్రియకు ఏర్పాట్లు చేశాం

మల్కాజిగిరి, నవంబర్ 3: మల్కాజిగిరి నియోజకవర్గం ఎన్నికల నామినేషన్లు వేసేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఎన్నికల అధికారి ఎన్ రవికిరణ్ అన్నారు. శుక్రవారం శ్రమజీవి పార్టీ అభ్యర్థి జాజుల భాస్కర్ నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి రవికిరణ్ మాట్లాడుతూ నామినేషన్లు వేయడానికి వస్తున్న అభ్యర్థులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని తెలిపారు.

## ఉప్పల్‌లో రెండు నామినేషన్లు

ఉప్పల్, నవంబర్ 3 : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. ఈమేరకు ఉప్పల్ మున్సిపల్ కార్యాలయంలోని ఆర్‌ఓ ఆఫీస్‌లో శుక్రవారం రెండు నామినేషన్లు వచ్చాయి. తెలంగాణ ప్రజా జీవనరైతు పార్టీ నుంచి మల్లేశం, స్వతంత్ర్య అభ్యర్థిగా చిన్న ధనరాజు నామినేషన్లు వేశారు.

## అవినీతి నిర్మూలనకు పాదయాత్ర

కాప్రా, నవంబర్ 3: మల్లాపూర్ పారిశ్రామికవాడలోని భారత్ ఎలక్ట్రానిక్స్ (బీఈఎల్) ఆధ్వర్యంలో విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్‌లో భాగంగా శుక్రవారం మూడు కిలో మీటర్లదూరం అవినీతి నిర్మూలన పాదయాత్ర నిర్వహించారు. సంస్థ జనరల్ మేనేజర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన పాదయాత్రలో సంస్థకు చెందిన మూడువందల మంది ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి

ఉప్పల్: విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నామని మేడ్చల్ సీజీఎం సాయిబాబా అన్నారు. హబ్సిగూడ డివిజన్ పరిధిలోని ఉప్పల్, రామంతాపూర్, బోడుప్పల్, చిలుకానగర్, ఉప్పల్ భగాయత్, హబ్సిగూడ, నాచారం, మల్లాపూర్ సెక్షన్‌లలో విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ వినియోగదారుల సదస్సు ఉప్పల్‌లోని సూపరింటెండెంట్ కార్యాలయ ఆవరణలో నిర్వహించారు.